విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

శనివారం, మార్చి 29 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 169

## మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

### భూకంపం తాకిడికి 167 మంది దుర్మరణం

**థాయిలాండ్,చైనాలోనూ ప్రకంపనలు**
**తీవ్రత కారణంగా పలు భవనాలు నేలమట్టం**
**300కు పైగా గాయపడ్డారని సమాచారం**
**కొనసాగుతున్న సహాయక చర్యలు**





**బ్యాంకాక్,మార్చి28 :**మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు- ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్పకూలిపోయింది.ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అంతేకాకుండా చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమోదైనట్లు వెల్లడించింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

## మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన


### వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీంలక షెడ్యూల్



**న్యూఢిల్లీ,మార్చి28 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్ లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారు లాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎం ఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో

### మరో మృతదేహం గుర్తింపు



**నాగర్ కర్నూల్,మార్చి28 :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు సొరంగంలో కూలిన మట్టిలో చిక్కుకుపోయి నేటికీ ఐదు వారాలు గడిచిపోయింది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్, క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు దాదాపు 600 మంది.. మూడు స్విఫ్ట్‌ల్లో నిరంతరాయంగా సహాయక చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. సొరంగంలో కార్మికులపై కూలిన మట్టిని తొలగించేందుకు రెస్క్యూ టీంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉబికి వస్తున్న ఊట నీటితో సొరంగమంతా బురదమయంగా మారడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది. కార్మికుల మృతదేహాలను గుర్తించేందుకు అడ్డుగా ఉన్న బోరింగ్ మిషన్‌ను కటింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా శకలాలను బయటకు పంపిస్తున్నారు. ఇటీవల లభ్యమైన మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో మరో డెడ్ బాడీ ఉన్నట్లు గుర్తించిన రెస్క్యూ బృందాలు బయటకు తీసేందుకు శ్రమిస్తున్నాయి. కార్మికులకుపై పడిన బురద మట్టి, సున్నం మట్టి బిగుసుకుపోవడంతో మట్టిని తొలగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

## భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా

### మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట



**న్యూఢిల్లీ,మార్చి28 :** భారీ భూప్రకంపనలతో బ్యాంకాక్, మయన్మార్ వణికిపోయాయి. రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో ప్రకంపనలు రావడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. భయంతో జనాలు బయటకు పరుగులు తీశారు. పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కూలిపోయాయి. అయితే ఈ ఘటనలో భారీగానే ప్రాణనష్టం జరిగి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహ చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటుచేసుకున్న భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తు న్నట్లు- తెలిపారు. ఇదిలా ఉంటే భారత్‌లోనూ భూప్రకంపనలు చోటు- చేసుకున్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లు-గా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో భయంతో విద్యార్థులు, అధ్యాపకులు క్లాస్ రూమ్‌లోంచి బయటకు వచ్చేశారు. అలాగే అధికారులు కూడా కార్యాలయాల్లోంచి ఇళ్లకు వెళ్లిపోయారు.

### అర్హులందరికీ కార్డులు..సన్నబియ్యం

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి



**నల్లగొండ,మార్చి28 :** అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు.

## భావస్వేచ్ఛను గౌరవించాలి

### సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,మార్చి28 :** కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యాని ంచింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్ర వారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరి యు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది. ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వా మ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమ ర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావ ంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓ కా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతం త్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహే తుకం గానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచి వేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీ సుల, ప్రభుత్వాల బాధ్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవి ంచాలని జస్టిస్ ఓకా పున రుద్ఘాటించారు.

## ఇక టూవీలర్‌దారులకు రెండు హెల్మెట్లు

### బండి కొనేప్పడే అంటగట్టే ఆలోచన



**న్యూఢిల్లీ,మార్చి28 :** దేశంలో నిరంతరం రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు, వాహనదారుల ప్రాణాలను కాపాడేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంది. ఈ క్రమంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కొన్ని మార్పులను కూడా తీసుకొస్తోంది. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కర్ కొత్త ఆలోచనతో ముందుకొచ్చారు. దీని ప్రకారం ఇకపై దేశంలో టూవీలర్లను ఖచ్చితంగా ఐఎస్ఐ సర్టిఫికేషన్ కలిగిన రెండు హెల్మెంట్లతో కలిపి విక్రయించాలని పేర్కొన్నారు. ఇదే అమలులోకి వస్తే ద్విచక్రవాహం కొనే వ్యక్తులకు బండి డెలివరీతో పాటు- రెండు హెల్మెట్లు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందిజ కేంద్ర మంత్రి గడ్కరీ ఈ విషయాన్ని దిల్లీలో జరిగిన ఆటో సమ్మిట్ కార్యక్రమంలో మాట్లాడుతూ వెల్లడించారు. ఈ ప్రతిపాదనను దేశంలోని టూవీరల్స్ హెల్మెట్ తయారీదారుల అసోసియేషన్ స్వాగతించింది.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి గడ్కరీ ఆదేశం కీలకమైనదిగా తెలుస్తోంది. దేశంలో చాలా కాలంగా ఎదుర్కొంటు-న్న రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించటానికి ఇది దోహదపడే చర్యగా ఆటో రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో ఐఎస్ఐ నాణ్యతా ప్రమాణాలు కలిగిన హెల్మెంట్లను వాహనదారులు ఉపయోగించేలా ఇది ప్రేరేపిస్తుందని హెల్మెట్ తయారీదారుల సంఘం అభిప్రాయపడింది.

## బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు..

### సజ్జనార్‌కు కీలక బాధ్యతలు



**హైదరాబాద్, మార్చి28 :** బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు సెలబ్రిటీలను పోలీసులు విచారించారు. అయితే ఇలా చేయడం ద్వారా బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిర్మూలించ లేమని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఈ క్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే టాక్ వినిపిస్తోంది. సిట్ గురించి అసెంబ్లీలో ప్రకటన చేసే ముందు సిఎం ఓ సమావేశం నిర్వహించారు. శాసనసభలోని ఆయన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమీషనర్ సివి ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్‌తో పాటు సజ్జనార్ కూడా పాల్గొన్నారు. దీంతో ఈ సిట్ ఏర్పాటులో సజ్జనార్‌కి కూడా కీలక బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి.

## అభివృద్ధి తెలంగాణ కాస్తా..

### ఆత్మహత్యల తెలంగాణగా మారింది

**15 నెలల్లోనే రాష్ట్రం దివాలా : కేటీఆర్**



**వరంగల్,మార్చి28:** నాటి బీఆర్ ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందితే... 15 నెలలకాలంలోనే రాష్ట్రం దివాలా తీసిందని మాజీమంత్రి కేటీఆర్ విమ ర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభా గ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురక లంటించారు. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తు లతో సెటిలె ్మంట్లు. రియల్ ధమాల్.. ఇన్ఫ్రా సజీవ సమా ధి, మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడు తున్న కాంగ్రెస్ గద్దలన్నారు. హైదరా బాద్‌లో గత త్రైమాసికంలో 49 శాతం విక్రయాలు తగ్గాయని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ పాలనలో ఎన్ని దారుణాలు చూడాలోనని ఆందోళన వ్యక్తంచేశారు.



### మరోమారు రాహుల్ అమెరికా పర్యటన


**వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు**

**న్యూఢిల్లీ,మార్చి28 :**కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరో మారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలు స్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడిం చినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తు న్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరా జ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.

# కొత్తగూడెం లోని వికేఓసిని పూర్తిగా సింగరేణి కార్మికులతోనే నడపాలి. కాపుకృష్ణ టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 28.**

కొత్తగూడెం ఏరియాలో నూతనంగా ప్రారంభం కానున్న వి.కే.ఓ.సీ ని ప్రైవేటు వ్యక్తులకు కాకుండా గతంలో జికేఓసి ని నడిపించన విధంగా %వాదీ% మరియు కోల్ పూర్తిగా మన సింగరేణి ఉద్యోగులతో తీసి నడిపించాలని జికేఓసి మేనేజర్ శ్రీ మురళి గారికి వినతి పత్రం ఇచ్చి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారికి కార్మికుల వినతిని పంపవలసిందిగా కోరడం జరిగింది. టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ మాట్లాడుతూ గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన ఉంటూ కార్మికుల అనేక హక్కులు తీసుకురావడం జరిగిందని అన్నారు. గెలిచిన యూనియన్లు సింగరేణిలో గెలిచిన నాటినుండి కార్మికులకు ఏ ఒక్క హక్కు తీసుకురాలేదు కార్మికులకు ఇచ్చిన హామీలు పట్టించుకోవడమే మరిచారని ఇప్పటికైనా అన్ని యూనియన్ కలుపుకొని అయినా వికే ఓసి ని సింగరేణి కార్మికులతో నడిపే విధంగా ఎండి



ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య సెంట్రల్ కమిటీ మెంబెర్స్ కాగితపు విజయకుమార్, బొరింగ్ శంకర్, బ్రాంచ్ సెక్రెటరీ రాజ్ కుమార్, పివికే 5 ఫిట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు టీబీజీకేస్ నాయకులు మరియు జికేఓసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## సాదుల పవన్ కుమార్




**సిద్దిపేట జిల్లా** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం హర్హులు అందరూ దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ యువతకు రాజీవ్ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కేటగిరి -1 కింద రూ , లక్ష వరకు రుణం అందించి, 80% రాయితీ ఇస్తుందని, క్యాటగిరి -2 కింద రు, లక్ష నుంచి రూ ,2, లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70% రాయితీ కల్పిస్తుందని, కేటగిరి-3 కింద రూ , 2, లక్షల నుండి రూ ,3, లక్షల వరకు రుణాలను అందజేసి 60% రాయితీ ఇవ్వనుందని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న, ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, యువత అర్హులైన వారందరూ వచ్చేనెల ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలానికే ఉద్యోగాలతోపాటు ఉపాధి కల్పనపై దృష్టి పెట్టిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 10లక్షలకు పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పేదలకు సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాల అమలుకు రేవంత్ సర్కార్ సన్నద్ధం అయిందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఈ నెల నుంచి ఏప్రిల్ 5 వరకు రాష్ట్రం యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకొని ఉపాధి పొందాలని ఆయన కోరారు. రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని హామీలను ముందుకు తీసుకొస్తామని తెలియజేశారు...

# మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకుందాం

**ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతున్న 'ఇఫ్తార్' సమాజంలో శాంతిని నెలకొల్పుతున్న పవిత్ర రంజాన్ మాసంరంజాన్ మాస స్ఫూర్తితో రాగద్వేషాలు దూరం చేసుకోవాలికొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకొత్తగూడెం క్లబ్బులో వెల్లివిరిసిన ఆధ్యాత్మికతఉల్లాసంగా ఇఫ్తార్ విందు. పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 28** కొత్తగూడెం మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, అందుకు పండుగలు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండేలా స్థాయి ఇఫ్తార్ విందు






కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక నమాజు అనంతరం ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతాభావం పెంచుతున్నాయని అన్నారు. ప్రజల ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ ప్రభుత్వం పండుగల సమయాల్లో అధికారిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పవిత్ర రంజాన్ మాసం సమాజంలో శాంతిని నెలకొల్పుతుందని, ప్రజల, కులాలు, మతాల మధ్య గద్వేషాలను దూరం చేస్తుందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టిన కఠినమైన ఉపవాస దీక్షలు వారి కుటుంబాలతో పాటు సమాజంలో శాంతిని, ప్రేమను నెలకొల్పడానికి, సోదర భావం, దాతృత్వాన్ని పెంచడానికి దోహదపడుతుందని, ప్రజాస్వామ్య దేశంలో కులమతాలకతీతంగా మతసామరస్యాన్ని చాటి చెబుతోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికో సం, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులకు తాను చేస్తున్న కృషికి ప్రజలు, అధికారులు సహకరించి మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్, మత గురువులు మహమ్మద్ మునావర్ హుస్సేన్, అబ్దుల్ అజీజ్ మంజార్, మత పెద్దలు జహంగీర్ షరీఫ్, రబ్ సాబ్, అబీద్ హుస్సేన్, జావీద్ సాటే, బాసిత్ భాయ్, ఖాద్రి, యాకుబ్, సిపిఐ నాయకులు దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, తూము చౌదరి, నాగా సీతారాములు, పల్లపోతు సాయి, మాజీ కౌన్సిలర్స్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు



# గోపాల్ రావు పల్లె రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి మహంకాళి అమ్మవారి స్థలం గూర్చి వినతి పత్రం

**తంగళ్ళపల్లి మార్చి28** గోపాలరావు పల్లె గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహ ంకాళి అమ్మవారి నిర్మాణముకు స్థలం కేటాయి ంచాలని తాసిల్దార్ గారికి వినతి పత్రం అందజేసిన రెడ్డి సంఘం అధ్యక్షులు మరియు సభ్యులు. ఇట్టికార్యక్రమం లోఅధ్యక్షులుఏం రెడ్డినరసింహారెడ్డి,ఉపాధ్యక్షులు పురమాని కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసర్ల నరసింహారెడ్డి. సభ్యులు: బెంద్రపు రాజిరెడ్డి, కూతురు రాజిరెడ్డి,ఆలూరి బాల్ రెడ్డి,టంకరి



తిరుపతిరెడ్డి,ఎగుమంటి సాయి రెడ్డి,కాసర్ల లిజీప్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి






**బేస్మెంట్ పూర్తి అయిన ఇండ్లకు చెల్లింపులు హౌసింగ్ ఎండి వీ.పీ గౌతమ్**

**మెదక్ మార్చి 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఎండి విపి గౌతమ్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పి.డి మాణిక్యం, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఈ. ఈ పి ఆర్ నరసింహులు, ఎల్ డి ఎం నరసింహమూర్తి, ,సంబంధిత ంపీడీవోలతో హౌసింగ్ ఎండి వీ.పీ గౌతమ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో అధికారుల నుంచి జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అన్ని వివరాలను పూర్తి స్థాయిలో అడిగి తెలుసుకొన్నారు. అనంతరం హౌసింగ్ ఎండి వి.పి గౌతమ్ మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్నవారు కాబట్టి ఇందిరమ్మండ్ల లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ నుండి 500 స్క్వేర్ ఫీట్స్ వరకు ఇండ్లు నిర్మించుకోవచ్చు అని అదనంగా ఇంటి కొలతలతో తీసుకుని ఎక్కువ మొత్తంలో నిధులు ఉపయోగించి నిర్మించిన యెడల ఉపయోగముండదని దీనివల్ల అప్పులు బారిన పడే అవకాశం ఉందని ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించాలన్నారు గ్రామాలలో మేస్త్రీల ఇంటి నిర్మాణం, మెటీరియల్ తదితర విషయాల్లో సంబంధిత ఎంపీడీవోలు సలహాలు సూచనలు పాటించాలన్నారు. జిల్లాలో నియోజకవర్గాని కి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నెలకొల్పాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా మెదక్ జిల్లాకు మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని జనవరి 26 రోజున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని మెదక్ జిల్లాలో 1242 ఇండ్లు మంజూరు కాగా వివిధ దశలలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రక్రియ ఏమాత్రం పెండింగ్ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, తెలిపారు. వెల్దుర్తి మండలం ధర్మారం క్షేత్రస్థాయి సందర్శన చేయడం జరిగిందని ఇందిర ఇండ్ల నిర్మాణ పురోగతిలో కొన్ని అంశాలను పరిశీలించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం నాలుగు విడతల గా చెల్లింపులు చేస్తుందని మొదటి విడతగా బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఉగాది పండుగ అనంతరం మొదటి విడత నిధులు మంజూరు చేస్తామన్నారు మీ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు పై లబ్ధిదారులను అవగాహన కల్పించాలని ఇండ్ల పురోగతి వేగం పుంజుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎవరైనా ఉన్నట్లయితే ఉన్నతాధికార దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ లోటుపాట్లను సవరించుకొని చర్యలు చేపట్టవచ్చని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ ఇంకా వివిధ దశలలో పెండింగ్ పనులు ఎన్ని ఉన్నాయనే పూర్తి వివరాలను ఆయా ఎంపీడీవోలను అడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందని , ఎంపీడీవోలతో సమావేశాలు నిర్వహించుకుని ఇందిరమ్మండ్ల నిర్మాణ ప్రక్రియ పురోగతి పై చర్యలు చేపడతామన్నారు. దారిద్యరేఖకు దిగువనున్న వారికి చేయూతని అందించే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గడపాలి :అదనపు ఎస్పీ ఎస్. మహేందర్

**మెదక్ మార్చి 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమం.శాలువా, పూలమాలతో సత్కరించి సాదరంగా సాగనంపిన జిల్లా అదనపు ఎస్పీ.ఎస్ మహేందర్ సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఏ ఆర్ ఎస్సై. శ్రీహరి ని కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన్నారు. మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీహరి దంపతులకు జిల్లా అదనపు ఎస్పీ పూలమాల శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, మెదక్ జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడానికి ఒకప్పటి సంఘవిద్రవశక్తులతో పోరాటంలో తనవంతు పాత్ర పోషించినందుకు అభినందనలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1991వ సంవత్సరంలో శ్రీహరి పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి




దాదాపు 34 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి ఈరోజు పదవి విరమణ పొందడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది.పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఏ ఆర్ ఎస్సై. శ్రీహరి ని కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన్నారు. మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీహరి దంపతులకు జిల్లా అదనపు ఎస్పీ పూలమాల శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఏ.ఆర్ ఎస్సై శ్రీహరి ని చివరగా జిల్లా అదనపు ఎస్పీ మరియు సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డీఎస్పీ. . రంగా నాయక్ మరియు యస్బి ఇన్స్పెక్టర్ శ్రీ సందీప్ రెడ్డి మరియు రిజర్వ్ ఇన్స్పెక్టర్ శైలందర్ మరియు ఏ. ఓ. శ్రీమతి మణి మరియు వాళ్య నాయక్ మరియు కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
శనివారం, మార్చి 29 2025

# బకాయిల కోసం సర్పంచుల పోస్టు కార్డు ఉద్యమం




**తూప్రాన్, మార్చి28, మెదక్ టుడే న్యూస్.** తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన, తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా 16 నెలలుగా సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాళ్లకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. కాళ్లకల్ పోస్టాఫీసు వద్ద పెండింగ్ బిల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రికి పోస్టు కార్డులు పంపినట్లు మల్లేష్ తెలిపారు. పెండింగు బకాయిల కోసం అనేక నిరసనలు, ఉద్యమాలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, సర్పంచులను పట్టించుకోక ఆర్థికంగా కుదేలు చేసిందని ధ్వజమెత్తారు.. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని సర్పంచుల సంఘం పోస్టుకార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. శాంతి యుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను పోలీసులచే అణిచివేయడం తగదన్నారు. అక్రమ అరెస్టులకు నిరసనగా పోస్టు కార్డు ద్వారా సర్పంచుల యొక్క గోస ముఖ్యమంత్రి గారికి తెలియజేయడమే లక్ష్యంగా సర్పంచులందరూ పాల్గొన్నట్లు తెలిపారు. అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు ఎందుకు విడుదల చేయడంలేదని ప్రశ్నించారు. నిర్లక్ష్య వైఖరి వీడి తెలంగాణ సర్పంచుల పెండింగు బిల్లులు వెంటనే విడుదల చేయలని మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఆన్ లైన్ బెట్టింగ్ ల జోలికి వెళ్లొద్దు




**పాపన్నపేట,మార్చి,28,మెదక్ టుడే న్యూస్:** ఆన్ లైన్ బెట్టింగ్, లు గేమ్ ల జోలికి వెళ్ళి అందమైన జీవితాన్ని నాశనం చేసు కోవద్దని పాపన్న పేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్ర వారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఐపిఎల్ మ్యాచ్ లు జరుగుతున్న వేళ ఆన్ లైన్ బెట్టింగ్ లకు పాల్పడి, ఆర్థికంగా నష్ట పోవద్దన్నారు. అలాగే ఆన్ లైన్ గేమ్స్ కూడా , ప్రమాద కర మన్నారు. యువత తెలిసీ, తెలియక ఆన్ లైన్ బెట్టింగ్ ల జోలికి వెళ్ళి, నష్ట పోయి, చివరకు దిక్కుతోచని పరిస్థితి లో ఆత్మ హత్య లకు పాల్పడు తున్నారని తెలిపారు. ఆన్ లైన్ మోసాలకు , బెట్టింగ్ లకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# డబ్ల్యూ జే ఐ ఉగాది పంచాంగాన్ని

## ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు



**హైదరాబాద్, మార్చి 28** వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం/దైనందినిని రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో డబ్ల్యూ జే ఐ ప్రతినిధులు వారిని కలిసి జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. సమస్యల పరిష్కారానికి సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా మంత్రులు పాత్రికేయులకు, ప్రజలకు తెలుగు వత్సర శుభాభినందనలు తెలిపారు. సమస్యలపై పోరాటంలో తాము జర్నలిస్టుల వెంట కలిసి నడుస్తామని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ, ప్రధాన కార్యదర్శి నరేంద్ర భండారి, సీనియర్ ఉపాధ్యక్షుడు సంజయ్ సక్సేనాలు తమ సందేశాల్లో పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు , పాత్రికేయులకు వారు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పంచాంగం/దైనందిని ఆవిష్కరణ కార్యక్రమంలో డబ్ల్యూ జే ఐ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జూభయ్యా, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, కార్యదర్శి క్రాంతి ముదిరాజ్,నగరఅధ్యక్షుడుబాలకృష్ణపాల్గొన్నారు.

# ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన పోస్టర్ ఆవిష్కరణ చేసిన బీసీ సంక్షేమ, అనుబంధ సంఘ నాయకులు



**కరీంనగర్, మార్చి 28** హలో బిసి చలో ఢిల్లీ మేమెంతో మాకంత అనే నినాదంతో శుక్రవారం తెలంగాణ చౌక్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో బీసీల పోరు గర్జన పోస్టర్ మరియు కరపత్రం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరు గర్జన దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్లు 42 శాతం కు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టి రిజర్వేషన్ల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ న్యూఢిల్లీలో లక్షలాది మందితో బీసీల పోరుగర్జన నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేకాక రిజర్వేషన్లు ఎవరికి ఇచ్చే బిక్షం కాదు బీసీల సామాజిక హక్కు అని తెలిపారు. నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టలేదు కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచలేదు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచడం లేదు చట్టసభలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడం లేదు మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించలేదు బీసీ ఉద్యోగులకుచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించలేదు బీసీలపై విధించే క్రిమినర్న్ రద్దు చేయలేదు జాతి జన గణన బీసీ కులగనన చేపట్టలేదు పేరుకు మాత్రమే బీసీ ప్రధాని బీసీలకు అన్యాయం చేస్తూ అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తున్న ఘన చరిత్ర వారికి మాత్రమే దక్కుతుందని తెలిపారు. ఏప్రిల్ 2న జరిగే చలో ఢిల్లీ ఆందోళనలకు బీసీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నా రోజు రాకేష్ చారి, బియ్యని తిరుపతి, గుమ్మడి శ్రీనివాస్, వరాల నరేందర్ మరియు బీసీ సంక్షేమ, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ప్రజలకు తాగునీటి కష్టాలు ఎందుకు తీసుకు వస్తున్నారు

## తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, మార్చి 28** లోయర్ మానేరు డ్యాం నుండి ప్రణాళిక లేకుండా నీటిని కిందికి విడిచి పెడుతూ, కరీంనగర్ పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తీసుకు వస్తున్నారని, ప్రస్తుతం డే బై డే నీటిని సరఫరా చేస్తే, రాబోయే కాలంలో తాగునీటిని సరఫరా చేస్తారా...? లేకపోతే ప్రజలను మంచినీళ్ల కోసం గోస పడేలా చేస్తారా...? అని బిజెపి నాయకులు, తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్ లో ఐదున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉందని, అలాంటప్పుడు నీటిని కిందికి వదిలితే కరీంనగర్ ప్రజల తాగునీటి అవసరాలను ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న నీటిలో రెండు టీఎంసీల వరకు సిల్ట్ ఉంటుందని అధికారులే చెబుతున్నారని, ఉన్న మూడు టీఎంసీలను పూర్తిగా కిందికి వదిలితే, డ్యామ్ లో నీళ్లు ఎక్కడుంటాయన్నారు. కనీసం తాగునీళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడతారా..? ఇదేమి కుట్ర...? ప్రజల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత కోపం ఎందుకు...? 16 నెలల్లో కరీంనగర్ లో ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదు, మీరు అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు, కనీసం ప్రజలకు తాగునీటిని సరఫరా చేయండి. ఇప్పటివరకు కరీంనగర్ ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవు., ప్రజలను, ముఖ్యంగా మహిళలను నీళ్ల కోసం ఇబ్బంది పెట్టే పరిస్థితి తీసుకురావద్దన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని తాగునీటి అవసరాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా ఇన్చార్జి మంత్రి , మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్, కమిషనర్లు ఇప్పటి నుంచే తగిన చర్యలు చేపట్టాలని, కరీంనగర్ ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవు., . వెంటనే ఎస్సారెస్పీనుండి నాలుగు టీఎంసీల నీటిని లోయర్ మన డ్యామ్ కు విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.కోసం గోస పడేలా చేస్తారా...? అని బిజెపి నాయకులు, తాజా ప్రజలకు తాగునీటి కష్టాలు తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని బిజెపి ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు కొలగని శ్రీనివాస్, దుర్శెట్టి అనుప్, చంద్రమౌళి , వంగల పవన్, బిజెపి నాయకులు కటకం లోకేష్, బొంతల కళ్యాణ్ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్, పొన్నం మొండయ్య గౌడ్, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతే దేశానికి విలువైన సంపద.

## రక్తదానం మహోన్నత కార్యం..అన్ని దానాల్లో కేల్లా గొప్ప దానం రక్తదానం..మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు..




**కరీంనగర్, మార్చి 28** యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, నేటి యువతే దేశానికి విలువైన సంపదని తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు.

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లిలో జరుగుతున్న ప్రత్యేక వేసవి జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా శుక్రవారం రోజున సంవేదన 2 అంతర్జాతీయ రక్తదాన మహోత్సవశిబిర కార్యక్రమం మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ యాదగిరిసునిల్ రావు ప్రోగ్రాంలో పాల్గొన్న ఎన్ఎస్ఎ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. యువతలో అనంతశక్తి దాగి ఉందని, దేశ సంపద యువతే, దేశ శక్తి యువతే, దేశ రక్షణ యువత అనే విషయాన్ని యువత అర్థం చేసుకోగలిగితే, దేన్నైనా సాధించవచ్చన్నారు. ప్రధానంగా యువత సమాజసేవ అలవాటు చేసుకోవాలన్నారు. సమాజ హితువును కోరి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా మారిన ఆనాటి భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవుల అడుగుజాడల్లో నడిచి, వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు సాగాలన్నారు. ప్రత్యేక శిబిరాల కార్యక్రమాలు సమాజానికి ఎంతో దోహదపడతాయని, అలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలకు ఎంతో సేవ చేయవచ్చన్నారు. ముఖ్యంగా రక్తదానం మహోన్నత కార్యమని, అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు మాట్లాడుతూ నేటి యువత దేశం కోసం ప్రాణాలర్పించిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం ఆలోచన చేసి పోరాటం చేసి అమరులైన ఎంతోమంది మహనీయులు ఉన్నారన్నారు. అనంతరం భగత్ సింగ్, రాజుగురు, సుఖ దేవ్ యొక్క చిత్రపటాలకు పూలమాల వేసి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని సునీల్ రావు ప్రారంభించారు. 150 పైగా మంది యువత రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కరీంనగర్ స్థానిక సివిల్ హాస్పిటల్ కు అందించారు. ఇట్టి రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని సునీల్ రావు అభినందిస్తూ, ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్, నిఫా సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ ఆహ్వాన అతిథులందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎస్సార్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ త్రీ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎలిజిబెత్, పడాల తిరుపతి , శ్రీనివాస్ రెడ్డి లతోపాటు డాక్టర్ ఉషాఖండల్, నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి లు ఇట్టి ప్రోగ్రాంకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

# పకడ్బందీగా యూ.డి.ఐ.డి కార్డుల ప్రక్రియ

## వైద్య పరీక్షల విభాగంలో దివ్యాంగులకు వసతులు కల్పించాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మార్చి 28** దివ్యాంగులకు జారీ చేయనున్న యు.డి.ఐ.డి కార్డుల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని యు.డి.ఐ.డి కార్డుల వైద్య పరీక్షల విభాగాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యు.డి.ఐ.డి కార్డుల జారీలో భాగంగా వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చే దివ్యాంగులకు వసతులు కల్పించాలని అన్నారు. ర్యాంపు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ అవసరమైన మిషనరీ టెక్నీషియన్ల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఇదివరకే సదరం సర్టిఫికెట్ ఉన్న వాళ్లు యూ.డి.ఐ.డి కార్డుకు దరఖాస్తు చేయవలసిన అవసరం లేదన్నారు. వైద్య పరీక్షలకు హాజరు కావలసిన అవసరం లేదని తెలిపారు. సదరం లేకుండా ఉండి కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు మాత్రమే ఆన్లైన్లో లేదా మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వారికి నిర్దిష్ట సమయం, తేదీ రోజున వైద్య పరీక్షలు ఉంటాయని తెలిపారు. వైద్య పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సర్టిఫికెట్ జారీ కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ నవీన, డిఆర్డిఓ శ్రీధర్ పాల్గొన్నారు

# సత్ఫలితాలనిస్తున్న శుక్రవారం సభ

## తగ్గుతున్న లోప పోషణ చిన్నారుల సంఖ్య జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్/రామడుగు, మార్చి 28** మహిళలు, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన శుక్రవారం సభ సత్ఫలితాలను ఇస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండలం కొక్కెరకుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభ నిర్వహణపై మహిళలకు అవగాహన వచ్చిందని, తద్వారా చిన్నారులు లోప పోషణ, మహిళల్లో రక్తహీనత తగ్గుముఖం పడుతోందని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్న ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కొక్కెరకుంట గ్రామంలో 71 మంది చిన్నారులు ఉండగా కేవలం ఆరుగురు పిల్లలకు మాత్రమే లోప పోషణ ఉందని తెలిపారు. వారిని కూడా సాధారణ స్థితికి తెస్తామని తెలిపారు. శుక్రవారం సభ ద్వారా సాధారణ ప్రసవాల పట్ల మహిళలకు అవగాహన పెరిగిందని అన్నారు. తమ పిల్లల లోప పోషణ, ఎత్తుకు తగిన బరువు ఉండడం వంటి అంశాలను తల్లిదండ్రులు ఈ సభ ద్వారా తెలుసుకొని పిల్లలకు బలమైన ఆహారం ఇస్తున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించి డబ్బు వృధా చేయకూడదని, కార్పొరేట్ కు ధీటుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంగన్వాడీలో పిల్లలను చేర్పించాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరంలో కొక్కెర కుంట అంగన్వాడీ నమోదును పెంచాలని తెలిపారు. గర్భిణీగా ఉన్న సమయంలో టీఫా స్కానింగ్ చాలా ముఖ్యమైనదని అన్నారు. మేనరిక వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి మహిళ క్యాల్షియం, ఐరన్ మాత్రలను తీసుకోవాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ మాత్రలు అందుబాటులో ఉంటాయని అన్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రలు ఉచితంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కొక్కరకుంట అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గర్భిణీ, బాలింతల నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే సబితా కుమారి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, సిడిపిఓ నర్సింగారాణి పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి

## రుణాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయాలి డిఆర్డిఏ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మార్చ్ 28 :** జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను 150కి పెంచుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సమీక్ష సమావేశం నగరంలోని స్వశక్తి భవన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను 49 నుండి 150 కి పెంచుతున్నామని తెలిపారు. కొనుగోళ్ల పట్ల ఏపీఎంలు, సెంటర్ ఇన్చార్జులు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఏఈవోలు, ఏపీఎంలు, సెంటర్ ఇన్చార్జిలకు కొనుగోళ్ల అంశంలో మండలాల వారీగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. తేమ యంత్రాలు సమకూర్చాలని, రైతులకు అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు నమోదు ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ధాన్యం రకాలు, నిర్దిష్ట ప్రమాణాలు తెలియజేసే బ్యానర్ ని కొనుగోలు కేంద్రాల వద్ద ప్రదర్శించాలని సూచించారు. వచ్చే ఏడాది స్త్రీనిధి రుణాలకు సంబంధించి భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అర్హత ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందజేయాలని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలను పెంచాలని సూచించారు. లింకేజీ రుణాల నివేదిక ప్రతిరోజు పంపించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు లోన్ బీమాకు సంబంధించిన క్లైమ్ ప్రతిపాదనలు ఎప్పటికప్పుడు పంపించాలని అన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ సిద్ధం చేసే అంశాన్ని చర్చించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ సునీత, డీపీఎంలు ప్రవీణ్, తిరుపతి, స్త్రీనిధి అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

